## ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

* కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రిక కు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను
* బాన్సువాడ టౌన్, కామారెడ్డి టౌన్, కామారెడ్డి ఆర్సి, బిచ్కుంద, బీర్కూర్, తాడ్వాయి, లింగంపేట, నస్రుల్లాబాద్, మండలాలకు రిపోర్టర్లు కావలెను
* కనీస విద్యార్హత ఉంటే సరిపోతుంది. మిగతా వివరాలకు

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

96665 56646



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ కామారెడ్డి




## నిజామాబాద్‌లో 'సెక్యూరిటీ కౌన్సిల్'

# ఘనంగా ప్రారంభం

-లోగో ఆవిష్కరించిన రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి

-రోడ్డు భద్రతపై 'అరైవ్ అలైవ్' ఉద్యమం హెల్మెట్ల పంపిణీ, బైక్ ర్యాలీ

-ఆధునీకరించిన రూరల్, మాక్లూర్ పోలీస్ స్టేషన్ల ప్రారంభం

**నిజామాబాద్ రూరల్: జనవరి, 23 (ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ జిల్లా పౌరుల భద్రతే లక్ష్యంగా, ప్రభుత్వ--ప్రైవేట్ సంస్థల సమన్వయంతో ఏర్పాటైన 'నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్' శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమైంది. నగరంలోని జిల్లా మెడికల్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై కౌన్సిల్ లోగోను ఆవిష్కరించారు.

అనంతరం కౌన్సిల్ చైర్మన్‌గా సీపీసాయి చైతన్య, కన్వీనర్‌గా అదనపు డీసీపీ బస్వారెడ్డి, జనరల్ సెక్రటరీగా కవితా రెడ్డితో పాటు ఇతర సభ్యులతో డీజీపీ ప్రమాణ స్వీకారం చేయించారు.

-మిగతా 2లో..



## పోలీస్ సిబ్బందితో

# ఓటర్ల ప్రతిజ్ఞ

- ప్రతి ఓటు ప్రజాస్వామ్యానికి పునాది
- ప్రతి ఓటు దేశ భవిష్యతు
- జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర



**కామారెడ్డి ప్రతినిధి జనవరి 23. (ప్రజాజ్యోతి)**

జనవరి 25న నిర్వహించనున్న జాతీయ ఓటర్ల దినోత్సవంను పురస్కరించుకొని, శుక్రవారం కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయశీలో జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర, ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు, సిబ్బందితో ఓటర్ల ప్రతిజ్ఞ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ప్రాముఖ్యతపై పోలీస్ సిబ్బందిలో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం

-మిగతా 2లో..

## సర్పంచ్‌ల ఫోరం అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నిక

అధ్యక్షురాలిగా బల్యాల రేఖ, ఉపాధ్యక్షుడిగా సత్యం





2 లో

# విషపు కోరల్లో గ్రామాలు

- ఎమ్మెస్ ఎన్ పరిశ్రమతో వాయు కాలుష్యం
- వాయు కాలుష్యంతో మంచాన పడుతున్న గ్రామాలు
- ఉపాధి మాట దేవుడెరుగు ఊపిరి పోతుంది
-- కంచర్ల గ్రామవాసి కెమికల్ వాసనతో మరణం



వివరాలు మెయిన్‌లో

## నిజామాబాద్‌లో 'సెక్యూరిటీ కౌన్సిల్'

# ఘనంగా ప్రారంభం






**భద్రతే ధ్యేయం**

నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ప్రధానంగా మహిళలు, చిన్నపిల్లల రక్షణ, ట్రాఫిక్ భద్రత, మౌలిక సదుపాయాల పరిరక్షణ, సైబర్ సెక్యూరిటీ అంశాలపై దృష్టి సారించనుంది. కార్పొరేట్ సంస్థలు, విద్యాసంస్థలు, గృహ సంఘాలు, వ్యాపార వర్గాలను భాగస్వాములుగా చేసుకుని నగరాన్ని సురక్షితమైన గమ్యస్థానంగా మార్చడమే దీని లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ, హైదరాబాద్, సైబరాబాద్ తరహాలో నిజామాబాద్?లో సెక్యూరిటీ కౌన్సిల్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రస్తుతం ఎనిమిది విభాగాలతో కౌన్సిల్ పని చేస్తుందని తెలిపారు. సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గతంలో దొంగతన సొత్తు అమ్మకానికి మార్కెట్లుండేవని, ఇప్పుడు డార్క్ వెబ్ అలాంటి అడ్డాగా మారిందన్నారు. ఆధార్, క్రెడిట్ కార్డు వివరాలతో మోసాలు జరుగుతున్నాయని, 'డిజిటల్ అరెస్ట్' పేరుతో పోలీస్ వేషధారణలో మోసగిస్తున్న ఘటనల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.

హత్యలకన్నా ప్రమాద మరణాలే ఎక్కువ

రోడ్డు భద్రతపై డీజీపీ ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఏటా సగటున 800 హత్యలు జరుగుతుంటే, రోడ్డు ప్రమాదాల్లో సుమారు 7,000 మంది మృతిచెందడం బాధాకరమన్నారు. అందుకే ద్విచక్ర వాహనదారులు మాత్రమే కాకుండా వెనుక కూర్చున్న వారు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. కార్లలో ప్రయాణించే వారు సీట్?బెల్ట్ ధరించాలన్నారు. ఓవర్?టేకింగ్ కుడివైపు నుంచే చేయాలని, డ్రైవింగ్ సమయంలో పరిసరాలపై దృష్టి సారించాలని కోరారు. 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని ఉద్యమంలా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పోలీసులను ఆదేశించారు.

ఆధునీకరించిన పోలీస్ స్టేషన్ల ప్రారంభం

జిల్లా పర్యటనలో భాగంగా డీజీపీ శివధర్ రెడ్డి నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ మరియు మాక్లూర్ పోలీస్ స్టేషన్ నూతన భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేస్తూ, ఫిర్యాదుదారులకు స్నేహపూర్వక వాతావరణం కల్పించాలని, వచ్చిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ల ఆధునీకరణతో నేర నియంత్రణలో వేగం పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, షబ్బీర్ అలీ, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య తదితరులు పాల్గొన్నారు.




హెల్మెట్ల పంపిణీ, బైక్ ర్యాలీ

నగర బైపాస్ రోడ్డుపై ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో డీజీపీ వాహనదారులకు ఉచిత హెల్మెట్లు పంపిణీ చేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పిలుపునిచ్చారు. రోడ్డు భద్రతపై అవగాహన కోసం నిర్వహించిన భారీ బైక్ ర్యాలీని డీజీపీ జెండా ఊపి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో ఐజీపీ ఎస్. చంద్రశేఖర్ రెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు డీసీపీలు బస్వారెడ్డి, రామచంద్ర రావు, వివిధ విభాగాల ఏసీపీలు, సీఐలు, ఎస్సైలు, సెక్యూరిటీ కౌన్సిల్ సభ్యులు, పోలీస్ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



## బషీరాబాద్ లో అమ్మవారికి పూజ లు చేసిన తహసీల్దార్.

**కమ్మర్ పల్లి జనవరి 23 ప్రజా జ్యోతి.**

కమ్మర్?పల్లి మండలం బషీరాబాద్ గ్రామంలో వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం అమ్మవారి కీ కమ్మర్ పల్లి తహసీల్దార్ ప్రసాద్, అర్ ఐ శరత్ లు పూజలు చేశారు.గ్రామ దేవత అయిన శుక్రవారం దేవి ని దర్శించుకొని తీర్థప్రసాదాలు తీసుకున్నారు.



## పోలీస్ సిబ్బందితో

# ఓటర్ల ప్రతిజ్ఞ

ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, భారత ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ప్రతి ఓటు కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.

ప్రజాస్వామ్యం బలంగా ఉండాలంటే ప్రతి పౌరుడు తన ఓటు హక్కును బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని సూచించారు.యువత చురుకైన భాగస్వామ్యం వల్ల ప్రజాస్వామ్యానికి మరింత బలం చేకూరుతుందని తెలిపారు.

ఓటు హక్కు ప్రతి పౌరుడికి లభించిన అత్యంత విలువైన రాజ్యాంగ హక్కు అని, ఎన్నికల సమయంలో మతం, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేరు ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీ కె. నర్సింహా రెడ్డి, కామారెడ్డి ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, కామారెడ్డి స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ మధుసూదన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సంతోష్ కుమార్, ఏ. నవీన్ కుమార్, కృష్ణ, ఆర్ఎస్ఐలు, సిబ్బంది మరియు మినిస్టర్స్ స్టాఫ్ పాల్గొన్నారు.

## సర్పంచ్‌ల ఫోరం అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నిక

**భిక్కనూరు(ప్రజాజ్యోతి)**

సర్పంచ్‌ల ఫోరం అధ్యక్ష, కార్యదర్శులను శుక్రవారం ఎన్నుకున్నారు. భిక్కనూరు మండలంలోని సర్పంచుల ఫోరం మండల అధ్యక్షురాలుగా బల్యాల రేఖ సుదర్శన్, ఉపాధ్యక్షుడు జాల సత్యం ఎన్నుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మాపై నమ్మం కం తమను ఎన్నుకున్నందుకు దన్యవాదాలు తెలిపారు. గ్రామాల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషిచేస్తామన్నారు.

## డిప్యూటేషన్ తో సరి పెడతారా..? చర్యలు తీసుకుంటారా...?

**బోధన్ జనవరి 23 (ప్రజాజ్యోతి)**

ఎడపల్లి--బోధన్ గురుకుల పాఠశాలలో విద్యార్థినులపై దురుసు ప్రవర్తన, దూషణలు, శారీరక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొన్న ఉపాధ్యాయురాలు పి.రజనీని డిప్యూటేషన్ పేరుతో పోచంపాడ్ బాలుర గురుకుల పాఠశాలకు పంపినట్లు సమాచారం వెలుగులోకి వచ్చింది.

విద్యార్థినులను ఇష్టానుసారం తిట్టడం, కొట్టడం వంటి తీవ్రమైన ఆరోపణలు ఉన్నప్పటికీ ఆమెపై కఠిన చర్యలు తీసుకోకుండా, ఊహించినట్లే మరో పాఠశాలకు పంపడం వెనుక పై అధికారుల అండదండలు ఎంతవరకు ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఘటన వెలుగులోకి వచ్చిన సమయంలో విద్యార్థినులు, తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేయగా, బాధ్యతాయుత చర్యలు తీసుకుంటామని చెప్పిన అధికారులు చివరకు సమస్యను కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. తప్పు చేసిన ఉపాధ్యాయురాలిని శిక్షించాల్సిన చోట, మరో చోటికి పంపడం ద్వారా బాధ్యత నుంచి తప్పించేందుకు యత్నిస్తున్నారా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.మరోవైపు తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు స్పందిస్తూ విద్యార్థినుల భద్రత, గౌరవం ప్రశ్నార్థకంగా మారిన ఈ ఘటనపై కచ్చితమైన విచారణ జరిపి, సంబంధిత ఉపాధ్యాయురాలిపై ఖచ్చితంగా శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. డిప్యూటేషన్?తో సరిపెట్టడం కాదు, ఉదాహరణాత్మక శిక్ష విధించాలని స్పష్టం చేశారు.

ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు ఎలా స్పందిస్తారన్నది వేచి చూడాల్సి ఉంది.



# గర్గుల్ గ్రామంలో బీరప్ప ఆలయ కడప ప్రతిష్టాపన

## ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీకగా పాల్గొన్న సర్పంచ్ చింతల దివ్య



**కామారెడ్డి రూరల్ జనవరి 23 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలో కొలువైన శ్రీ బీరప్ప దేవాలయంలో కడప ప్రతిష్టాపన కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవోపేతంగా నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతల దివ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ చింతల దివ్య మాట్లాడుతూ గ్రామంలోని దేవాలయాలు గ్రామ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని పేర్కొన్నారు. గ్రామ దేవతల ఆశీస్సులతో గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. దేవాలయ అభివృద్ధికి గ్రామ పంచాయతీ తరఫున పూర్తిస్థాయి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.కడప ప్రతిష్టాపన సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం మంత్రోచ్ఛారణలు, భక్తుల జయజయధ్వానాలతో మార్మోగింది. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనడంతో భక్తులు అపార ఆనందం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో బీరప్ప సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు, మాజీ ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు సహా గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని ఘన విజయంగా నిలిపారు. కార్యక్రమం సజావుగా నిర్వహించడంలో ఆలయ కమిటీ సభ్యుల కృషి అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.ఈ కడప ప్రతిష్టాపన కార్యక్రమం గర్గుల్ గ్రామానికి ఆధ్యాత్మికంగా ప్రత్యేక గుర్తింపునిచ్చిందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



**గాంధారి, జనవరి 23 (ప్రజాజ్యోతి)**

జాతీయ బీసీ సంక్షేమ సంఘం గాంధారి మండల కమిటీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సాధనలో నేతాజీ చేసిన సేవలను స్మరించుకున్నారు. ఆయన చూపిన దేశభక్తి, త్యాగస్ఫూర్తి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మమ్మాయి రేణుక -- సంజీవ్ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు నేరెళ్ల సంతోష్, ఉపాధ్యక్షులు చీమలవార్ శ్రీనివాస్, దోళ్ళ లక్ష్మణ్, జాయింట్ సెక్రటరీలు రాకేష్, సామల రాజు, టౌన్ ఉపాధ్యక్షులు తాటిపాముల శివ, సెక్రటరీ అరెకటిక మోతిలాల్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఆకుల రాకేష్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ సాయికుమార్, వీడీసీ ఉపాధ్యక్షులు చాకలి మోహన్, వార్డు సభ్యులు చాకలి శ్రీకాంత్, జంగం సంతోష్, గంగాధర్?తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న పోచారం, కాసుల



**బాన్సువాడ ఆర్ సి జనవరి 23 (ప్రజాజ్యోతి)**

బాన్సువాడ పట్టణంలోని శ్రీ జ్ఞాన సరస్వతి దేవి ఆలయంలో వసంత పంచమి సందర్భంగా సతి సమేతంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి - పుష్ప దంపతులు, ఆలయ ధర్మకర్త పోచారం శంభు రెడ్డి - పోచారం ప్రేమల దంపతులు

అనంతరం బాన్సువాడ పట్టణంలోని 11 వ మరియు 9 వ వార్డులో పర్యటించి బాన్సువాడ పట్టణ కేంద్రానికి మంచినీరు సరఫరా చేసే అమృత్ 2.0 లో భాగంగా 52 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మిస్తున్న ట్యాంకులలో ఒకటి 18లక్షల లీటర్ల కేపసిటితో,రెండు 8 లక్షల లీటర్ల కెపసిటీతో, రెండు 5లక్షల లీటర్ల కేపసిటీ, ఒకటి 6 లక్షల లీటర్ల కేపసిటీతో ట్యాంకులు నిర్మించబోతున్నాం, అందులో భాగంగా గూడెం గల్లీలో నిర్మాణ దశలో ఉన్న 5 లక్షల లీటర్ల కెపాసిటీ ట్యాంకు పనులను పరిశీలించిన పోచారం , రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ శ్రీ కాసుల బాలరాజు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో 11 వ వార్డు, 9 వ వార్డు ప్రజలతో గత 5 సంవత్సరాలలో జరిగిన అభివృద్ధి పనులను తెలియచేశారు, రానున్న మున్సిపాలిటి ఎన్నికల్లో బాధ్యతతో పనిచేసే వారిని ఎన్నుకుంటే మన వార్డులు మరింత అభివృద్ధి చేసుకోవచ్చు అని తెలిపారు గతంలో బాన్సువాడ పట్టణం గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీగా మారిన తర్వాత సుమారు 200 కోట్ల రూపాయలతో బాన్సువాడ పట్టణం అభివృద్ధి జరిగిందని తెలిపారు ఈ పూజ కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ నాయకులు, అమ్మవారి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారుబాన్సువాడ పట్టణంలోని శ్రీ జ్ఞాన సరస్వతి దేవి ఆలయంలో వసంత పంచమి సందర్భంగా సతి సమేతంగా అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి - పుష్ప దంపతులు, ఆలయ ధర్మకర్త పోచారం శంభు రెడ్డి - ప్రేమల దంపతులు అనంతరం బాన్సువాడ పట్టణంలోని 11 వ మరియు 9 వ వార్డులో పర్యటించి బాన్సువాడ పట్టణ కేంద్రానికి





మంచినీరు సరఫరా చేసే అమృత్ 2.0 లో భాగంగా 52 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మిస్తున్న ట్యాంకులలో ఒకటి 18లక్షల లీటర్ల కేపసిటితో,రెండు 8 లక్షల లీటర్ల కెపసిటీతో, రెండు 5లక్షల లీటర్ల కేపసిటీ, ఒకటి 6 లక్షల లీటర్ల కేపసిటీతో ట్యాంకులు నిర్మించబోతున్నాం అన్నారు, అందులో భాగంగా గూడెం గల్లీలో నిర్మాణ దశలో ఉన్న 5 లక్షల లీటర్ల కెపాసిటీ ట్యాంకు పనులను పరిశీలించిన పోచారం , రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ శ్రీ కాసుల బాలరాజు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో 11 వ వార్డు, 9 వ వార్డు ప్రజలతో గత 5 సంవత్సరాలలో జరిగిన అభివృద్ధి పనులను తెలియచేశారు, రానున్న మున్సిపాలిటి ఎన్నికల్లో బాధ్యతతో పనిచేసే వారిని ఎన్నుకుంటే మన వార్డులు మరింత అభివృద్ధి చేసుకోవచ్చు అని తెలిపారు గతంలో బాన్సువాడ పట్టణం గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీగా మారిన తర్వాత సుమారు 200 కోట్ల రూపాయలతో బాన్సువాడ పట్టణం అభివృద్ధి జరిగిందని తెలిపారు ఈ పూజ కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ నాయకులు, అమ్మవారి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వసంత పంచమి సందర్భంగా సరస్వతి దేవి విగ్రహానికి ప్రత్యేక పూజలు



**గాంధారి, జనవరి 23 (ప్రజాజ్యోతి)**

వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని గాంధారి మండలంలోని గౌరారం కలాన్ గ్రామంలో శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఉన్న సరస్వతి దేవి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి శ్రీహరి ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సరస్వతి దేవికి పూలమాలలు వేసి భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. అనంతరం ఎంఈఓ శ్రీహరి మాట్లాడుతూ సరస్వతి దేవి అనుగ్రహంతో విద్యార్థులందరూ విద్యలో రాణించి భవిష్యత్తులో మంచి స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బాపురావు, నిరోషా, ఉమాకాంత్, అలాగే ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు రాములు, పెంటయ్య, సరిత తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి గ్రంథాలయాలకు రూ.9500 వైఫై విరాళం

**ఎల్లారెడ్డి, జనవరి -23(ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డి గ్రంథాలయాన్ని ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ తనయుడు రాష్ట్ర యువజన నాయకులు ఇలియాస్ భాయ్ ఎల్లారెడ్డి గ్రంథాలయానికి రూ. 9500 విలువగల వైఫైని విరాళంగా అందజేశారు.జిల్లా లైబ్రరీ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి అభ్యర్థన మేరకు ఎల్లారెడ్డి మండల గ్రంథాలయాలకు ఒక సంవత్సరం పాటు వైఫై ఇంటర్నెట్ సౌకర్యం కల్పించారు. యువ నాయకులు ఇలియాస్ బాయ్ భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగాలని చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సందీప్, ప్రసాద్, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ఉపాధి కూలీలకు ఎలుగుబంటి భయం

**రామారెడ్డి జనవరి 23 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలోని రాజమ్మ తండా అటవీ ప్రాంతంలో జాతీయ ఉపాధి హామీ పనులు జరుగుతుండగా ఆ యొక్క ప్రాంతంలో ఎలుగుబంటి కనిపించడంతో ఉపాధి హామీ కూలీలు భయాందోళనలకు గురయ్యారు. తక్షణమే ఆ ప్రాంతానికి గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్, ఉప సర్పంచ్ నవీన్, ఈజీఎస్ రజిత, తదితరులు పరిశీలించడంజరిగింది. ఈ యొక్క పనులను వేరే చోటుకు పనులు కొనసాగించేందుకు పై అధికారులకు తెలపడం జరుగుతుందని ఉపాధి హామీ కూలీలకు తెలిపారు.



## నేరల్ తండలో వసంత పంచమి సందర్భంగా అక్షరాభ్యాసం



**గాంధారి, జనవరి 23 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని నేరల్ తండలో శుక్రవారం వసంత పంచమి సందర్భంగా రెండవ అంగన్?వాడీ కేంద్రంలోని చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అంగన్?వాడీ టీచర్ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి విద్యాభ్యాసానికి తొలి అడుగు వేయించారు. చిన్నపిల్లలకు విద్య పట్ల ఆసక్తి పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలకమని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బస్సి రవీందర్, ఉపసర్పంచ్ రాథోడ్ నెహ్రూ, ఉపాధ్యాయులు సంతోష్ రెడ్డి, బస్సి కరణ్ సింగ్?తో పాటు పిల్లల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## డోంగ్లి గ్రామంలో జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహణ



**జుక్కల్ ఆర్సీ ప్రజా జ్యోతి జనవరి 23**

డోంగ్లి మండలంలోని డోంగ్లి గ్రామంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ల ప్రతిజ్ఞ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియజేస్తూ ప్రతి ఓటరు బాధ్యతాయుతంగా, నిర్భయంగా తన ఓటు హక్కును వినియోగించుకోవాలని ఈ కార్యక్రమంలో పిలుపునిచ్చారు.

ఇట్టి కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సాయిబాబా, రెవెన్యూ సిబ్బంది, డోంగ్లి మండల ఎంఈఓ, ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఈ సందర్భంగా కొత్త ఓటర్లను ప్రోత్సహిస్తూ ప్రజాస్వామ్య బలోపేతానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు.

## నకిలీ నోట్ల కేసులో మరొకరిపై పీడి యాక్ట్ నమోదు

**కామారెడ్డి ప్రతినిధి జనవరి 23. (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ నందు నమోదు అయినటువంటి నకిలీ నోట్ల కేసులో ఇప్పటివరకు మొత్తం 14 మంది వ్యక్తులను అరెస్టు చేసి జైలు కు పంపించడం జరిగింది, వారియందు 9 మందిపై పీడీయాక్టు నమోదు చేసినారు. శుక్రవారం జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు ఏఎస్పి చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో పదో వ్యక్తి చత్రం ఆదిత్య మీద శుక్రవారం కామారెడ్డి పట్టణ ఇన్స్పెక్టర్ నరహరి మరియు కామారెడ్డి జిల్లా పిడిసెల్ ఇంచార్జ నర్సింలు నిజాంబాద్ జైలు యందు పీడీ యాక్ట్ కాపీలు అందజేసినారు.



## నూతన గ్రామపంచాయతీకి భూమి పూజ



**రామారెడ్డి జనవరి 23 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రం స్కూల్ తండా గ్రామపంచాయతీ నూతన భవనానికి గ్రామ సర్పంచ్ బుచ్చిరెడ్డి, ఉప సర్పంచ్ గంగావత్ రమేష్, భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కారోబార్ గంగావత్ రవీందర్, వార్డు సభ్యులు గంగావత్ సేవియా, గంగావత్ సంతోష్, బుక్య సరిత, గంగావత్ సుజాత, గంగావత్ బూలి, సలావత్ లలిత, తిరుపతి, కార్యదర్శి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## మైనార్టీ కళాశాల అడ్మిషన్ కరపత్రాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**ఎల్లారెడ్డి, జనవరి- 23(ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డి పట్టణంలోని మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల 2026 - 27 సంవత్సరానికి సంబంధించి మొదటి సంవత్సరం సీఈసీ, ఎంపీసీ, ఎంఈసీ గ్రూప్ లలో అడ్మిషన్ల ప్రక్రియ కరపత్రలను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మదన్మోహన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజాప్రభుత్వం మైనారిటీ గురుకులాల ద్వారా మైనార్టీ విద్యార్థులకు ఉచిత విద్య, నాణ్యమైన భోజనం ఇతర సౌకర్యాలు కల్పిస్తుందని తల్లిదండ్రులు అందరూ తమ యొక్క పిల్లలను మైనార్టీ పాఠశాల మైనార్టీ కళాశాల యందు అడ్మిషన్లు కల్పించి భవిష్యత్తుకు బంగారు బాట వేయాలన్నారు. ఈ కార్యక్రమం మైనార్టీ కళాశాల ప్రిన్సిపల్ మహమ్మద్ షరీఫ్, పాఠశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ రఫాత్, మైనారిటీ నాయకులు షేక్ గయాజుద్దీన్, మహమ్మద్ షెకావత్ అలీ, సయ్యద్ గఫార్, మహమ్మద్ అబ్దుల్ రఫిక్, షేక్ ముజీబుద్దీన్, సయ్యద్ నజీబుల్లా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వసంత పంచమి

**రామారెడ్డి జనవరి 23 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఓం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సరస్వతి విగ్రహానికి పూలమాలలతో ఘనంగా వసంత పంచమి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్, మాజీ సర్పంచ్ రవీందర్ గౌడ్, గురుజకుంట స్వామి, పట్టేండ్ల రాజు, కోటేష్ గౌడ్, కర్రోళ్ల అంజు, లచ్చనోళ్ల లింగం, కుమ్మరి శంకర్, కాముని కృష్ణ, కడెం భాను, ప్రైమరీ పాఠశాల అధ్యాపక సిబ్బంది. పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## కే.టి.ఎస్ పాఠశాలలో వసంత పంచమి వేడుకలు

### సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎస్. ఐ ఆంజనేయులు



**గాంధారి, జనవరి 23 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండల కేంద్రంలోని కే.టి.ఎస్ పాఠశాలలో శుక్రవారం వసంత పంచమి సందర్భంగా సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గాంధారి ఎస్.ఐ ఆంజనేయులు హాజరై పూజల్లో పాల్గొన్నారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఎస్.ఐ ఆంజనేయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యతో పాటు క్రమశిక్షణ అత్యంత అవసరమని, భద్రమైన వాతావరణంలో చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ బంతిలాల్, పాఠశాల యాజమాన్యం పరశురామ్, సూరత్ రామ్, హరి సింగ్, విజయ్?తో పాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీకి ఎంపికైన గురుకుల విద్యార్థి



**ఎల్లారెడ్డి, జనవరి -23 (ప్రజా జ్యోతి)**

జాతీయస్థాయి స్టాప్ బాల్ పోటీకి ఎల్లారెడ్డి సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల విద్యార్థి నితిన్ ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు అన్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని కమ్మర్పల్లి మండలంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో నితిన్ విజేతగా నిలిచి జాతీయస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. వచ్చేనెల 4 నుంచి 8 వరకు చతిస్గడ్ రాష్ట్రంలో జరగబోయే జాతీయస్థాయి స్టాప్ బాల్ పోటీలో పాల్గొనున్నట్లు తెలిపారు. జాతీయస్థాయి పోటీల్లో ఎంపికైన నితిన్ కు పాఠశాల సిబ్బంది అభినందించారు.

## గడ్డి మందు తాగి వ్యక్తి మృతి

**రామారెడ్డి జనవరి 23 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలో గురువారం రాత్రి మనస్థాపం చెంది కుటుంబ కలహాలతో కాదునూరి మంగలి లింబాద్రి(43) వృత్తి మంగలి, గడ్డి మందు తాగడం జరిగింది. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ లింబాద్రి మృతి చెందడం జరిగింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని స్థానిక ఎస్సై తెలిపారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**రామారెడ్డి జనవరి 23 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండలం పోసాని పేట్ గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రాజేందర్ యొక్క ట్రాక్టర్ ను సీజ్ చేయడం జరిగిందని స్థానిక ఎస్సై తెలిపారు

## ఇందిరమ్మ ఇల్లు కు మార్కౌట్

**రామారెడ్డి జనవరి 23 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రం పోసానిపేట గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకం ప్రతి ఒక్కరి సొంతింటి కల నెరవేరాలని ఉద్దేశంతో ప్రభుత్వం చేపడుతున్న పథకంలో భాగంగా శుక్రవారం గ్రామంలో లబ్ధిదారుల ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుద్దాల లింగం, ఉప సర్పంచ్ గంద్ర అంజయ్య, గ్రామ పాలకవర్గం లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

## -ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్



**నాగిరెడ్డిపేట్,జనవరి23(ప్రజాజ్యోతి):**
నాగిరెడ్డిపేట్ మండలంలోని ఆయా గ్రామాల్లో లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలనీ ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యలయంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాలకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతి, ఉపాధి హామీ పనుల నిర్వహణ తదితర అంశాలపై చర్చించారు.ఎంపీడీఓ మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణాలను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలన్నారు. గ్రామాల్లోని డంపింగ్ యార్డులు,పల్లె పకృతి వనాలు,నర్సరీలపై ప్రత్యేక శ్రద్ద వహించాలని,ప్రతి రోజు వాటిని పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలన్నారు. వేసవికాలం సమీపిస్తున్న సందర్భంగా ఆయా గ్రామాలల్లో తాగునీటి కొరత లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని,పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గ్రామాల్లోని ఉపాధి హామీ పనులలో భాగంగా 100 రోజుల పనిచేసేలా ప్రణాళికలు చేయాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు.అనంతరం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాల సిబ్బంది సమయపాలన పాటించాలని,విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# గర్గుల్ గ్రామంలో సీఎం కప్--2025 క్రీడా పోటీల ఆరంభం

## కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ చింతల దివ్య రవి తేజ గౌడ్



**కామారెడ్డి రూరల్, జనవరి 23 (ప్రజా జ్యోతి):**
గ్రామీణ యువతలో క్రీడాస్ఫూర్తి, ఆరోగ్యకర జీవనశైలిని పెంపొందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్--2025 కార్యక్రమంలో భాగంగా గర్గుల్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో క్రీడా పోటీలను గురువారం ఘనంగా ప్రారంభించారు. ఉదయం 9 గంటల నుంచి జడ్పీహెచ్ఎస్ గర్గుల్ పాఠశాల ప్రాంగణంలో కబడ్డీ, ఖో--ఖో, వాలీబాల్, హాకీ పోటీలను నిర్వహించారు.ఈ క్రీడా పోటీల ప్రారంభ కార్యక్రమానికి చీఫ్ గెస్ట్?గా గర్గుల్ గ్రామ సర్పంచ్ చింతల దివ్య రవి తేజ గౌడ్ హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కప్ వంటి క్రీడా పోటీలు గ్రామీణ ప్రాంత యువతకు తమ ప్రతిభను వెలికితీసేందుకు అద్భుతమైన వేదికగా నిలుస్తున్నాయని అన్నారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎఫ్.సి. బా రాణి మాట్లాడుతూ ప్రభుత్వం క్రీడలకు ఇస్తున్న ప్రాధాన్యత వల్ల గ్రామస్థాయి క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర స్థాయికి ఎదగడానికి అవకాశం కలుగుతుందని తెలిపారు. ప్రతి



గ్రామంలో క్రీడా మౌలిక వసతులు మెరుగుపరచడమే లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలు కూడా విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అవసరమని, ఇలాంటి పోటీలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని చెప్పారు.
స్పెషల్ ఆఫీసర్ సంతోష్ రావు మాట్లాడుతూ సీఎం కప్ ద్వారా గ్రామీణ యువత క్రీడల్లో ముందుకు రావాలని ఆకాంక్షించారు.డిస్ట్రిక్ట్ యూత్ అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్ రంగా వెంకటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ కబడ్డీ, ఖో--ఖో, వాలీబాల్, హాకీ వంటి క్రీడలు యువతకు శారీరక దృఢత్వంతో పాటు పోటీతత్వాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ నోముల మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యాయినులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు. పెద్ద సంఖ్యలో యువత పాల్గొనడంతో జడ్పీహెచ్ఎస్ గర్గుల్ పాఠశాల ప్రాంగణం క్రీడా ఉత్సవంగా మారింది.
వక్తలు సీఎం కప్--2025 పోటీలు విజయవంతంగా కొనసాగాలని, గర్గుల్ గ్రామం నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులు రాష్ట్ర స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

## ప్రతి నెల 150 కు పైగా మొబైల్ ఫోన్లను రికవరీ

**- గత సంవత్సరం రూ. 3 కోట్ల విలువైన 1834 ఫోన్స్ రికవరీ చేసి బాధితులకు అందించాము.**
**- ఇప్పటివరకు రూ. 7.05 కోట్ల విలువైన ఫోన్లు బాధితులకు అప్పగించిన కామారెడ్డి పోలీసులు.**
**- కార్యాలయానికి వచ్చి పోగొట్టుకున్న మొబైల్ పొందవచ్చు.**

**- జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర,**

**కామారెడ్డి ప్రతినిధి జనవరి 23. (ప్రజాజ్యోతి)**
సెల్ ఫోన్ పోయినా లేదా చోరీకి గురైనా ఆందోళన అవసరం లేదని, సిఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్లను తిరిగి పొందవచ్చని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, తెలిపారు.ప్రస్తుత కాలంలో మొబైల్ ఫోన్ అనేది కేవలం సమాచార సాధనం మాత్రమే కాదని, అందులో బ్యాంకింగ్ వివరాలు, వ్యక్తిగత ఫోటోలు మరియు కీలకమైన డేటా ఉంటుందని ఎస్పీ తెలిపారు. ఫోన్ పోగొట్టుకోవడం వల్ల వ్యక్తిగత భద్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉన్నందున, జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తోందని తెలిపారు. ఇందుకోసం ఒక ఇన్?స్పెక్టర్ పర్యవేక్షణలో ఆర్ఎస్ఐ బాలరాజు మరియు ఐదుగురు కానిస్టేబుళ్లతో కూడిన ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశామని, ఈ బృందం సాంకేతిక పరిజ్ఞానంతో ప్రతి నెల సగటున 150కి పైగా మొబైల్ ఫోన్లను రికవరీ చేస్తూ బాధితుల్లో నమ్మకాన్ని నింపుతోందని ఎస్పి వివరించారు.
గణాంకాలను వెల్లడిస్తూ, గత ఏడాదిలోనే సుమారు ?3 కోట్ల విలువైన 1,834 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేశామని ఎస్పీ తెలిపారు. ఇటీవల చేపట్టిన ప్రత్యేక డ్రైవ్?లో భాగంగా గత 20 రోజుల్లోనే ?20.32 లక్షల విలువైన 127 ఫోన్లను రికవరీ చేయడం జరిగిందని తెలిపారు. సి ఈ ఐ ఆర్ పోర్టల్ అందుబాటులోకి వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు కామారెడ్డి జిల్లాలో మొత్తం 4,408 మొబైల్ ఫోన్లను గుర్తించి, సుమారు ?7.05 కోట్ల విలువైన మొబైల్ ఫోన్లను బాధితులకు తిరిగి అప్పగించడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మొబైల్ రికవరీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రత్యేక బృందాన్ని ఎస్పి అభినందించారు.




## ప్రభుత్వ ఉద్యోగులు సేవల్లో పాత్ర పోషించాలి

**-ఆర్డీఓ పార్థసింహారెడ్డి**
**- మైనార్టీ ఉద్యోగుల సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ**





**ఎల్లారెడ్డి, జనవరి -23 (ప్రజా జ్యోతి)**
ప్రభుత్వ ఉద్యోగులు సేవల్లో పాత్ర పోషించాలని ఎల్లారెడ్డి ఆర్డీఓ పార్థసింహ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆర్డీఓ కార్యాలయంలో మైనారిటీ ప్రభుత్వ ఉద్యోగుల నూతన సంవత్సరం 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ.. మైనారిటీ ఉద్యోగుల సంఘ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఉద్యోగుల సమస్యలే కాకుండా వివిధ సామాజిక కార్యక్రమాల్లో కూడా సంఘ సభ్యులు పాలుపంచుకోవాలని సూచించారు.ప్రభుత్వ సేవల్లో మైనార్టీ ఉద్యోగులు బాధ్యతాయుతంగా, నిబద్ధతతో పనిచేస్తూ సమాజ అభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రేమ్ కుమార్, ఎంపీడివో తాహేర బేగం, ఎల్లారెడ్డి మైనారిటీ ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షులు ముఖీద్ సిద్ధిఖీ, వర్కింగ్ ప్రెసిడెంట్ యునుస్ సలీమ్, ప్రధాన కార్యదర్శి గులాం షాకీర్, ఉపాధ్యక్షులు అశ్వాక్ అలీ, జాయింట్ సెక్రెటరీ రషీద్, ప్రెస్ పబ్లిసిటీ సెక్రెటరీ జాకీర్,సెక్రెటరీ అజ్మత్ సంఘం సభ్యులు ఇమ్రాన్,తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగా వైభవంగా గంగమ్మ పండగ

**గంగమ్మను దర్శించుకున్న సర్పంచ్ ధర్మతేజ**



**బాన్సువాడ ఆర్ సి జనవరి 23 (ప్రజాజ్యోతి)**
బీర్కూర్ మండల కేంద్రంలో గంగమ్మ పండుగను బోయ సంఘం కులస్తులు కుటుంబ సమేతంగా ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో భాగంగా బోయ సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించారు.ఈ కార్యక్రమం లో గంగమ్మ దేవి నీ బీర్కూర్ సర్పంచ్ అరిగే ధర్మతేజ దర్శించుకున్నారు. సర్పంచ్ అరిగే ధర్మతేజ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం బోయ సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్ ధర్మ తేజను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో బోయ సంఘ అధ్యక్షుడు పిరయ్య,నర్రా పొచబోయి,చిన్న పి రయ్య నర్రా గంగారాం,సాయిలు, సాయబోయి,శంకర్, గంగబోయి, మెక్క రమేష్,చామకూర రాజ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించిన సర్పంచ్.





**పెద్ద కొడప్‌గల్, జనవరి 23 (ప్రజా జ్యోతి):**

అల్లాపూర్ గ్రామంలో ప్రజా పాలనలో పేదల సొంతింటి కలను సాకారం చేసే దిశగా ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద మంజూరైన ఇళ్ల నిర్మాణ పనులకు గ్రామంలో శుభారంభం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ విజయ, పోచయ్య, లబ్ధిదారులు మారడ సాయవ్వ మరియు మారడ మల్లవ్వ గారికి ఇండ్లు పంపిణీ చేయడం జరిగింది ఇంటి స్థలాల్లో ముగ్గు వేసి నిర్మాణ పనులను అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ.. నిరుపేదలందరికీ గౌరవప్రదమైన నివాసం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకొని త్వరగా ఇళ్ల నిర్మాణాన్ని పూర్తిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గైని విజయ, పోచయ్య మరియు ఉప సర్పంచ్ కోలన్ నాగేందర్ రెడ్డి, వార్డు సభ్యులు పాపిరెడ్డి, మోహన్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, మల్లేశం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కపురం అంబయ్య, పండరి, రమేష్, కిష్టయ్య, హన్మాండ్లు పాల్గొన్నారు.

# వసంత పంచమి సందర్భంగా ఉచిత అక్షరాభ్యాసం






**మెండోరా:జనవరి/23 (ప్రజా జ్యోతి)**

మెండోరా మండల కేంద్రంలోని శ్రీ భార్గవి విద్యాలయంలో ఉచిత అక్షరాభ్యాసం వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని చిన్నారులకు ఉచిత అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యాదేవి సరస్వతి ఆశీస్సులతో పిల్లల విద్యాభ్యాసానికి శుభారంభం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు స్కూల్ హెడ్మాస్టర్ రాజేందర్ తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్న వయసులోనే అక్షరాభ్యాసం చేయడం వల్ల పిల్లల్లో జ్ఞానం, క్రమశిక్షణ, సృజనాత్మకత పెంపొందుతాయని అన్నారు. విద్యే జీవితానికి పునాది అని, సమాజాభివృద్ధికి చదువే మార్గమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో చిన్నారులకు పుస్తకాలు, పలకలు అందజేసి అక్షరాభ్యాసం చేయించారు. ఈ ఉచిత విద్యాభ్యాస కార్యక్రమానికి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యపై అవగాహన పెంచి, పేద కుటుంబాల పిల్లలకు విద్యా అవకాశాలు కల్పిస్తాయని వారు అభిప్రాయపడ్డారు.

చివరగా సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి, పిల్లలకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఉప సర్పంచ్ లను సన్మానించిన తిర్మన్ పల్లి గ్రామ పెద్దలు

**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్ ) జనవరి. 23**

ఇందల్వాయి మండల లోని తిర్మన్ పల్లి గ్రామ పెద్దలు ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో విజయవంతం సాధించిన లోలం సర్పంచ్ ఉప సర్పంచ్ లకు ప్రేమానురాగాలతో మర్యాదపూర్వకంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నప్పటినుండి ఎంతో ఆప్యాయతగా మర్యాదగా అందరితో కలిసి మెలిసి ఉంటూ ప్రజల మనుషులు గెలుచుకొని స్థానిక ఎలక్షన్ లో కూడా గెలిచి విజయం సాధించిన రామకృష్ణ గౌడ్ సర్పంచ్ గా లాశెట్టి రవి ఉపసర్పంచ్ గా గెలిచిన వారికి శుక్రవారం ఉదయం సన్మాన కార్యక్రమం నిర్వహించారు మొదటిసారిగా రాజకీయాల్లోకి వచ్చిన వీరిద్దరికి భవిష్యత్తులో మునుముందు మరెన్నో ఉన్నత పదవులకు చేరుకునే విధంగా ఎల్లమ్మ తల్లి ఆశీర్వాదంతో వాళ్లు గ్రామ అభివృద్ధిని మండలంలోని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్ది సర్పంచులకు సవాలుగా మారే విధంగా అభివృద్ధి చేసి గ్రామ ప్రజల మనసులు మెచ్చుకునే విధంగా వారు చేరాలని వారికి ఈరోజు ప్రేమతో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో. పిఎన్. గంగాధర్. ధర్పల్లి ప్రభాకర్. కుమ్మరి సాయిబాబా. దొంతుల నరేష్. సాయి రెడ్డి. చందు మీసాల నరసయ్య. తోట చిన్న మల్లయ్య. పాల్గొన్నారు.



## ఉప్లూర్ గ్రామంలో ఘనంగా ఇందిరమ్మ ఇళ్లు నూతన గృహ ప్రవేశం.

**కమ్మర్ పల్లి జనవరి 23,ప్రజా జ్యోతి.**

కమ్మర్ పల్లి మండలం ఉప్లూర్ గ్రామంలో నిర్మాణం పూర్తి అయిన లాల్ జమిలా నూతన ఇందిరమ్మ ఇల్లును కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ ముత్యల సునీల్ కుమార్,గ్రామ సర్పంచ్ ఏనుగందుల శైలేందర్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి నూతన గృహ ప్రవేశం చేశారు,ఈ సందర్భంగా బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిరుపేదలకు ఇల్లు కట్టించి వారి కళ్ళలో ఆనందం చూడాలని,వారి స్వంత ఇంటి కళ నెరవేర్చాలని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల గృహ నిర్మాణ పథకం విజయవంతంగా ముందుకు సాగుతోంది, రానున్న రోజుల్లో అర్హులైన ప్రతిఒక్కరికి ఇల్లు మంజూరు చేస్తామని తెలపడం జరిగింది. నూతన గృహ ప్రవేశం చేసిన లాల్ జమిలా గారికి హార్దిక శుభాకాంక్షలు తెలపడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తక్కుర్రి శేఖర్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొమ్ముల రవీందర్,కిసాన్ కేత మండల అధ్యక్షుడు బోనగిరి భాస్కర్,వార్డ్ మెంబెర్లు సాదుల్లా, రాకేష్,అజయ్ ,అనిల్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ 19వ వార్షికోత్సవం



**ఎల్లారెడ్డి, జనవరి 23,(ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు గండిమాసానిపేట్ గ్రామ శివారులోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ 19వ వార్షికోత్సవంను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పురోహితులు కొండం బొట్ల రాజేశ్వర్ రావు శర్మ పంతులు అధ్వర్యంలో భీమ్ రావు పంతులు అమ్మవారికి అభిషేకం.. యజ్ఞం... ఎల్లమ్మ కళ్యాణం ను గౌడ సంఘం సభ్యులు, గ్రామస్థులచే ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను తిలకించేందుకు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చి , తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం రేణుకా ఎల్లమ్మకు గ్రామంలోని మహిళలు ఇంటికొక్క బోనం చొప్పున మహిళలు నెత్తిన బోనాలతో ఊరేగింపుగా ,యువకుల నృత్యాలతో, శివసత్తుల విన్యాసాలతో ఆలయానికి చేరుకుని ఐదు మార్లు ప్రదక్షిణలు చేసి, అమ్మవారికి నైవేద్యం సమర్పించి , పిల్లా, పాపాలను, గ్రామస్తులను చల్లగా చూడాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ్ కుల పెద్దలు, గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పురాతన పుడమి చెట్టు తల్లికి, పూజ ప్రతిజ్ఞ



**ఎల్లారెడ్డి, జనవరి-23(ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎల్లారెడ్డిలో శుక్రవారం కౌన్సిల్ గ్రీన్ రీవాల్యుయేషన్, కళాశాల కమిషనర్ దేవసేన ఆదేశాల మేరకు కళాశాల ఆవరణంలో అతి పురాతనమైన చెట్టుని గుర్తించి తల్లి చెట్టుగా( మదర్ ట్రీ) గుర్తించిపుడమి తల్లి ప్రతిజ్ఞను చేయడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మినారాయణ అన్నారు. అంతేకాకుండా కళాశాలలో ఎలాంటి ప్లాస్టిక్ వాడకుండా, ప్లాస్టిక్ రహిత వాతావరణం ఏర్పాటు చేసుకొని మొక్కలను పెంచి పచ్చదనాన్ని పెంచుకోవాలని బోటనీ అధ్యాపకురాలు డాక్టర్ ఎస్ గోదావరి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మినారాయణ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం చంద్రకాంత్, డాక్టర్ శంకరయ్య, శివకుమార్, ప్రభాకర్ రావు, నాగ నిక, డాక్టర్ అరుణ్ కుమార్, ఈకో క్లబ్ కో ఆర్డినేటర్, ఎస్ఎస్ యూనిట్ వన్ పిఓఎస్ చంద్రకాంత్, అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సరస్వతి విగ్రహానికి భూమి పూజ

**మాచారెడ్డి జనవరి 23.(ప్రజా జ్యోతి)**

మాచారెడ్డి మండలంఅక్కపూర్ గ్రామంలో శుక్రవారం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల గ్రామస్తుల కోరిక మేరకు వసంత పంచమి పురస్కరించుకొని చింతల బుచ్చిరెడ్డి తన సొంత డబ్బులతో సరస్వతీ విగ్రహానికి భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బెల్లపు దేవరాజు, వెంకట్ రెడ్డి, రామస్వామి, నాగారం లింగం, స్కూల్ కమిటీ చైర్మన్ నాగలక్ష్మి, కుర్మా చంద్రం, బాపురెడ్డి, మధు, గడ్డం శీను, రాజేందర్, సంతు, దేవరాజు, బాలయ్య, దేవరాజు, యుగంధర్, అరిగే నర్సింలు, రమేష్,రవి, శ్రీను, ఉపాధ్యాయులు యేసు రత్నం, మోహన్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# శ్రీ వేంకటేశ్వర స్వామివారి కళ్యాణోత్సవంలో పాల్గొన్న రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి





**నిజామాబాద్ రూరల్: జనవరి, 23 (ప్రజా జ్యోతి)**

వసంతపంచమి సందర్భంగా భక్తులకు, ప్రజలకు సరస్వతి దేవి మరియు శ్రీ వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షిస్తూ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. డిచ్ పల్లి మండలం బర్దిపూర్ గ్రామంలోని శ్రీ హరి హర క్షేత్రంలో కొనసాగుతున్న శ్రీ వేంకటేశ్వర స్వామివారి కళ్యాణోత్సవంలో ఎమ్మెల్యే భూపతిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధి కోసం ఎంఎల్?ఏ నిధుల నుంచి రూ.5 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. ఆలయం పనులు వేగంగా పూర్తి చేసేందుకు అవసరమైతే మరిన్ని నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. తరువాత జక్రానపల్లి మండలం పడ్కల్ గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా జరిగిన కళ్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే, గ్రామంలో డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తామని, కళ్యాణ మండపం నిర్మాణానికి కృషి చేస్తామని, ఆలయ పవర్ ట్రాన్స్?ఫర్ సమస్య త్వరగా పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ సర్పంచ్ స్వప్న పురుషోత్తమ్ గెలుపుకు అభినందనలు తెలిపారు. వచ్చే జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను విజయవంతం చేయాలని కోరారు.

తదుపరి జక్రానపల్లి మండలం నారాయణపేట గ్రామంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా జరిగిన శ్రీవారి కళ్యాణోత్సవంలో కూడా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఏఎంసీ చైర్మన్ ముప్పు గంగారెడ్డి, పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, డీసీసీ అధ్యక్షులు భాస్కరరెడ్డి, మాజీ ఐసిడీఎంఎస్ చైర్మన్ సాయిరెడ్డి, బర్దిపూర్ సర్పంచ్ భాస్కర్, ధర్మారం సర్పంచ్ వాసు బాబు, పడ్కల్ సర్పంచ్ స్వప్న పురుషోత్తమ్, మునిపల్లి సర్పంచ్ సాయిరెడ్డి, నారాయణపేట సర్పంచ్ ముత్యంరెడ్డి, డిచిపల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షులు గంగాధర్, జక్రానపల్లి కాంగ్రెస్ అధ్యక్షులు చిన్నరెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, శాఖ అధ్యక్షులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కిడ్స్ పార్క్ స్కూల్లో వసంత పంచమి వేడుకలు



**నిజామాబాద్ రూరల్: జనవరి, 23 (ప్రజా జ్యోతి)**

సిరికొండ మండల కేంద్రంలో గల కిడ్స్ పార్క్ స్కూల్లో వసంత పంచమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది మాట్లాడుతూ, మాఘమాసంలో వచ్చే అత్యంత విశిష్టమైన పర్వదినాలలో వసంత పంచమి ఒకటని తెలిపారు. ఈ రోజున చదువుల తల్లి, వాగ్దేవత అయిన సరస్వతి దేవిని భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తారని పేర్కొన్నారు. విద్య, బుద్ధి, వాక్చాతుర్యం, ధారణశక్తిని కోరుకునే వారందరికీ ఈ పర్వదినం విశేష ప్రాముఖ్యతను సంతరించుకుందని వివరించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జాకీర్ హుస్సేన్, హెడ్?మాస్టర్ సయ్యద్ ఆసిఫ్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## లైన్స్ క్లబ్ సభ్యులకు శిక్షణ



**కమ్మర్ పల్లి జనవరి 23,ప్రజా జ్యోతి.**

లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ లో నూతన లయన్స్ సభ్యులకు బాబు రావు, అమర్నాథ్ క్లబ్ ఉద్దేశాలు శిక్షణలు సామాజిక సేవ ఎలా చేయాలని అంశంపై అలాగే జిల్లాలోని లయన్స్ క్లబ్ సభ్యులలో నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచులను సన్మానించడం జరిగినది అలాగే బోధన్ లో నూతనంగా ఏర్పాటు చేసిన లయన్స్ జనరల్ దవాఖాన ప్రారంభోత్సవంలో కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు లుక్క గంగాధర్ కార్యదర్శి రేవతి గంగాధర్ కోశాధికారి తెడ్డు రమేష్ మరియు బద్దం రాజశేఖర్ సురంగి చంద్రశేఖర్ పాల్గొన్నారు

## కోనసముందర్ గ్రామంలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నేతాజీ జయంతి

**కమ్మర్ పల్లి జనవరి 23,ప్రజా జ్యోతి.**

కమ్మర్?పల్లి మండలం కొనసముందర్ గ్రామంలో శుక్రవారం ఆర్?ఎస్?ఎస్ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. గ్రామ బస్టాండ్ సమీపంలో ఉన్న నేతాజీ విగ్రహానికి ఆర్?ఎస్?ఎస్ నాయకులు కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నేతాజీ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో చేసిన పోరాటం,త్యాగాన్ని వక్తలు గుర్తు చేశారు. ఆయన చూపిన దేశభక్తి మార్గాన్ని యువత అనుసరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆర్?ఎస్?ఎస్ నాయకులు,పోతుగంటి శ్రీనివాస్ ఉపాధ్యాయుడు, పాల శ్రీనివాస్ ఉపాధ్యాయుడు,ముల్ల శోభన్,దేవేందర్, పోతుగంటి భాస్కర్,మెల్ల నాగేష్,శేఖర్,గంగాధర్, నల్ల రాము,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## స్వామివారి ఉత్సవాలకు హాజరైన మానల మోహన్ రెడ్డి



**మెండోరా :జనవరి /23 (ప్రజా జ్యోతి)**

మెండోరా గ్రామంలో ఘనంగా నిర్వహించిన శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి 12 వ వార్షికోత్సవ కార్యక్రమాలకు తెలంగాణ రాష్ట్ర యూనియన్ కార్పొరేషన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రశంసిస్తూ, భక్తులందరికీ స్వామి వారి కృప కలగాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మానాల మోహన్ రెడ్డి తో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ , మెండోరా మండల సర్పంచులకు, ఉపసర్పంచులకు శాలువాతో సత్కరించి మెమొంటోను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్యం రెడ్డి , సర్పంచ్ ప్రమోద్ కుమార్, ఉప సర్పంచ్ రాజేశ్వర్, ఆలయ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

## మల్లన్న విగ్రహ ప్రతిష్ఠాపన పాల్గొన్న భక్తులు

**మెండోరా :జనవరి/23 (ప్రజా జ్యోతి)**

మెండోరా మండలం సొన్ పేట్ గ్రామంలోని మల్లన్న గుడి లో శివలింగం,మల్లన్న, నంది,ఎల్లమ్మ, విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని శుక్రవారం అంగరంగవైభవంగా నిర్వహించారు. ఆలయంలో హోమం, మరియు నవగ్రహాల పూజలు చేసి భక్తులు భక్తి శ్రద్ధలతో మొక్కులు తిరుచుకున్నారు, అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పెద్దలు ఈ ప్రతిష్ఠాపన లో తమ వంతు దైవ సేవలో పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో సర్పంచ్ తోట నర్సవ్వ- మల్లేష్ ,గ్రామ కమిటీ , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఓటు హక్కు మన బాధ్యత

### సామాన్యుడిని సైతం దేశ ప్రధాని చేసే దే ఓటు




**ధర్పల్లి: జనవరి/ 23 (ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలకేంద్రంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ధర్పల్లి ఎమ్మార్వో శాంత తన రెవెన్యూ సిబ్బందితో సహా స్కూల్ పిల్లలచే ఎమ్మార్వో కార్యాలయం నుండి గాంధీ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించి ఓటు హక్కు దాని విలువలు తెలియజేసి ప్రతి ఒక్కరూ తమ ఓటు ను స్వచ్ఛందంగా వినియోగించుకోవాలని శుక్రవారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా గాంధీ చౌక్ లో ప్రమాణం చేయించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శాంత డిప్యూటీ ప్రవీణ్, ఆర్ ఐ రాజేశ్వర్, కంప్యూటర్ ఆపరేటర్ జలంధర్, శాంత, సుజాత, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## సన్మానాన్ని అందుకున్న ఎన్నిగందుల శంకర్ సూపర్వైజర్

**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్) జనవరి. 23**

ఇందల్వాయి మండల కేంద్రంలోని సూపర్వైజర్ గా పనిచేస్తున్న అన్నిగందుల శంకర్ కి ఈరోజు కీ. శే. గుండ లక్ష్మి భాయి, కీ. శే. గుండ నడ్పి నర్సయ్య మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామాజిక సేవకు, సాహిత్య సేవకు గుర్తింపు గాను ఇందల్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పని చేస్తున్న యెనుగందుల శంకర్ ను ఫౌండేషన్ సభ్యులు గుండ గణేష్,చందన, జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖధికారి డా.రవీందర్, వైద్యాధికారి మానస చేతుల మీదుగా పెర్కిట్ మహిళా భవన్ లో జరిగిన కార్యక్రమంలో సన్మానం అందు కున్నారు. జిల్లా ఉప వైద్య ఆరోగ్యాశాఖాధికారి డా. రవీందర్ మాట్లాడుతూ వై. శంకర్ జాతీయ స్థాయిలో సాహిత్యంలోనూ, సామాజిక సేవలోనూ పలు అవార్డులు పొందారని, యువత సమాజ సేవలో ముందుండాలని తెలిపారు. ఈ ఫౌండేషన్ ద్వారా మంచి విద్య, వైద్యం పేద ప్రజలకు అందేవిధంగా చూడాలని కృషి చేయాలని ఫౌండేషన్ సభ్యులను కోరారు.



## భీమ్‌గల్‌లో 'లండన్ కిడ్స్' ఇంటర్నేషనల్ ప్రీ-ప్రైమరీ స్కూల్ పోస్టర్ ఆవిష్కరణ

**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి జనవరి 23**

నిజామాబాద్ జిల్లా భీమ్‌గల్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న "లండన్ కిడ్స్ ఇంటర్నేషనల్ ప్రీ-ప్రైమరీ స్కూల్" బ్రోచర్ మరియు పోస్టర్?ను లయన్స్ క్లబ్ అంతర్జాతీయ డైరెక్టర్ బాబు రావు ఘనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఏ. అమర్?నాథ్ రావు, ఎక్స్?టెన్షన్ ఛైర్మన్ సుధీర్ బాబు ముఖ్య అతిథులుగా పాల్గొని పాఠశాల లోగో మరియు పోస్టర్?ను విడుదల చేశారు.ఈ సందర్భంగా పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్లు పడాల పురంధర్ మరియు గజ్జెల చైతన్య మాట్లాడుతూ:అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను భీమ్?గల్ విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడమే మా లక్ష్యం.ఆధునిక సాంకేతికత, క్రీడలు, మరియు వినూత్న బోధనా పద్ధతులతో పిల్లల సర్వతోముఖాభివృద్ధికి 'లండన్ కిడ్స్' వేదిక కానుంది.తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



## ఉపాధి హామీ చట్టాన్ని కాపాడేందుకు 27న సిరికొండలో మహా ర్యాలీ

### సిరికొండ రాజకీయ జేఏసీ పిలుపు

**నిజామాబాద్ రూరల్: జనవరి, 23 (ప్రజా జ్యోతి)**

ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకునేందుకు ఐక్య పోరాటాలు అవసరమని సిరికొండ రాజకీయ జేఏసీ పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో జనవరి 27న సిరికొండ మండల కేంద్రంలో నిర్వహించనున్న మహా ర్యాలీ--ధర్నాను జయప్రదం చేయాలని జేఏసీ నాయకులు కోరారు.

శుక్రవారం సిరికొండ మండల కేంద్రంలో జేఏసీ ఆధ్వర్యంలో ర్యాలీ--మహాధర్నా విజయవంతానికి సంబంధించిన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు పి. రామకృష్ణ, బకారం రవి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఎం. చందర్ నాయక్ మాట్లాడుతూ గ్రామీణ కూలీలకు ఉపాధి కల్పించేందుకు అనేక ఏళ్ల పోరాట ఫలితంగా ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఏ చట్టాన్ని అప్పటి మన్మోహన్ సింగ్ ప్రభుత్వం తీసుకొచ్చిందని గుర్తు చేశారు.

కేంద్ర ప్రభుత్వం గత 11 ఏళ్లుగా కార్పొరేట్ సంస్థలకు మేలు చేసే విధంగా ఉపాధి హామీ పథకాన్ని క్రమంగా నీరుగార్చుతోందని ఆరోపించారు. నిధుల్లో కోతలు పెట్టి, చివరికి పథకాన్ని రద్దు చేసే దిశగా కుట్రపూరిత చర్యలు చేపడుతోందని విమర్శించారు. ఉపాధి హామీ చట్టం బలహీనపడితే గ్రామీణ కూలీల జీవనాధారం తీవ్రంగా దెబ్బతింటుందని హెచ్చరించారు.



సిరికొండ మండలంలో నిర్వహించే మహా ర్యాలీ--ధర్నా రాష్ట్రానికే ఆదర్శంగా నిలవాలని, అన్ని గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉద్యమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో జేఏసీ నాయకులు దెగం సాయన్న, సల్ల రాజారెడ్డి, గొల్ల ఎర్రన్న, ఆర్. రమేష్, బి. బాబన్న, సర్పంచులు సదానంద్, పి. రాజన్న, ఆర్. దామోదర్, ఇ. రమేష్, ఎం. సాయిరెడ్డి, బి. సంతోష్, అలాగే మామిడికింది నరేందర్, నర్మాల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు మన బాధ్యత.

**. జెడ్‌పిహెచ్‌ఎస్ రెంజల్ లో జాతీయ ఓటర్ ఐడి దినోత్సవం.**

**రెంజల్, జనవరి, 23 (ప్రజా జ్యోతి)**

రెంజల్ మండల కేంద్రంలో గల జెడ్?పిహెచ్?ఎస్ రెంజల్ లో శుక్రవారం జాతీయ ఓటర్ ఐడి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రతి పౌరుడికి కలిగిన విలువైన హక్కు అని, అదే ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలస్తంభమని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటర్ జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటర్ నమోదు ద్వారా మాత్రమే ప్రజా ప్రతినిధులను ఎన్నుకునే అవకాశముంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఏఓ ఆంజనేయులు, విద్యార్థులు, ప్రజలతో ఓటు హక్కు వినియోగంపై ప్రతిజ్ఞ చేయించారు. యువత బాధ్యతాయుతంగా ఓటు హక్కును వినియోగించుకుంటే ప్రజాస్వామ్యం మరింత బలోపేతం



అవుతుందని, దేశ భవిష్యత్తు దిశానిర్దేశంలో యువత కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని వివరించారు.

కార్యక్రమంలో ఎంపీడీఓ కమలాకర్, పి ఆర్ టీ యూ ప్రధానకార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, రెవిన్యూ సిబ్బంది గౌతమ్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండలధ్యక్షుడు.మోబిన్ ఖాన్.

**రెంజల్, జనవరి 23(ప్రజాజ్యోతి):**

రెంజల్ మండలం లోని వీరన్నగుట్ట గ్రామంలో ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ద్వారా వారి సొంతింటి కల నెరవేరినందుకు వారి కుటుంబ సభ్యులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని,ప్రతీ పేదవాడి సొంతింటి కల నెరవేర్చి వారు ఆత్మగౌరవంతో బతకాలన్న ప్రజాప్రభుత్వ ఆలోచనలు నెరవేరుతున్నాయని అన్నారు. గ్రామంలో 60 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. లబ్ధిదారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన గ్రామ ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాదవి సాయిలు, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు వినోద్, వెంకట్, శ్రీకాంత్, లక్ష్మణ్ గౌడ్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆలయంలో ప్రత్యేక పూజలు

### స్వామివారిని దర్శించుకున్న ముత్యాల సునీల్ కుమార్



మెండోరా గ్రామంలో ఉన్న ప్రసిద్ధ శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి 12వ వార్షికోత్సవం వసంత పంచమి సందర్భంగా స్వామివారి అమ్మవార్ల కళ్యాణం సందర్భంగా ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు ఆయన మాట్లాడుతూ, శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి కృపతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని, గ్రామం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు శాలువతో సత్కరించి మెమొంటోను ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్యంరెడ్డి సర్పంచ్ ప్రమోద్ కుమార్ ఉప సర్పంచ్ మిట్టపల్లి రాజేశ్వర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజేశ్వర్ ,గంగారెడ్డి ,సాయిరెడ్డి ,మోహన్ రెడ్డి, రవి, దేవరాజ్ ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు ను తప్పుడు రిజిస్టేషన్ చేసుకున్న కొడుకు




**ఆర్మూర్,జనవరి23(ప్రజాజ్యోతి)**

ఆర్మూర్ ఆలూర్ మండలంలోని మిర్దపల్లి గ్రామంలో తన కొడుకు సౌడ గిరి పంచాయతీ కార్యదర్శి, కారోబార్ ల సహకారంతో ఇంటిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నాడని, జిల్లా కలెక్టర్ తో పాటు పోలీస్ స్టేషన్లో సైతం ఫిర్యాదు చేయడం జరిగిందని, అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని బాధితురాలు సౌడ ప్రమీల పాత్రికేయుల ముందర తన గోడును వెళ్ళబోసుకున్నారు.నాకు న్యాయం చేయాలని అధికారులను మీడియా ముకంగా కోరారు.

## రావుట్లలో దోమల నివారణకు మలాథిన్ పొగ పిచికారీ

### గ్రామస్తుల విజ్ఞప్తికి స్పందించిన సర్పంచ్, ఉపసర్పంచ్

**నిజామాబాద్ రూరల్: జనవరి, 23 (ప్రజా జ్యోతి)**

సిరికొండ మండలంలోని రావుట్ల గ్రామంలో దోమల నివారణ చర్యలలో భాగంగా శుక్రవారం మలాథిన్ మందును పొగ రూపంలో పిచికారీ చేశారు. గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు సర్పంచ్ రాజ్ కుమార్, ఉపసర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, వార్డు సభ్యులు కలిసి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామంలో దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నియంత్రించేందుకు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా పరిశుభ్రత చర్యలతో పాటు నిరంతరం దోమల నివారణ కార్యక్రమాలు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.గ్రామస్తులు ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి చర్యలు చేపట్టినందుకు సంతోషం వ్యక్తం చేశారు



# వసంత పంచమి సందర్భంగా ఉచిత అక్షరాభ్యాసం

**రెంజల్:జనవరి/23 (ప్రజా జ్యోతి):**
రెంజల్ మండల కేంద్రంలో గల ఐదు అంగన్వాడీ కేంద్రాలలోని పిల్లలకు ఉచిత అక్షరాభ్యాసం వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని చిన్నారులకు ఉచిత అక్షరాభ్యాస కార్యక్రమాన్ని సర్పంచ్ లలిత బుజ్జి ఘనంగా నిర్వహించారు. విద్యాదేవి సరస్వతి ఆశీస్సులతో పిల్లల విద్యాభ్యాసానికి శుభారంభం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ లలితబుజ్జి మాట్లాడుతూ, చిన్న వయసులోనే అక్షరాభ్యాసం చేయడం వల్ల పిల్లల్లో జ్ఞానం, క్రమశిక్షణ, సృజనాత్మకత పెంపొందుతాయని అన్నారు. విద్యే జీవితానికి పునాది అని, సమాజాభివృద్ధికి చదువే మార్గమని ఆమె పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో చిన్నారులకు బట్టలు, పుస్తకాలు, పలకలు అందజేసి అక్షరాభ్యాసం చేయించారు. ఈ ఉచిత విద్యాభ్యాస కార్యక్రమానికి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పిల్లలు హాజరైయ్యారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యపై అవగాహన



పెంచి, పేద కుటుంబాల పిల్లలకు విద్యా అవకాశాలు కల్పిస్తాయని వారు అభిప్రాయపడ్డారు. చివరగా సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి, పిల్లలకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ, కార్మికుల వేతనాలపై నిర్లక్ష్యం తగదు.కార్మిక సంఘాల ఆగ్రహం

**.బోధన్ జనవరి 23 (ప్రజాజ్యోతి)**
ఆసియా ఖండంలోనే అతిపెద్ద హెరిటేజ్ పరిశ్రమగా పేరుగాంచిన బోధన్ నిజాం షుగర్ ఫ్యాక్టరీని వెంటనే పునరుద్ధరించి, గత పదేళ్లుగా పెండింగ్?లో ఉన్న కార్మికుల వేతనాలు, గ్రాట్యుటీ, సెటిల్మెంట్, వీఆర్?ఎస్ లను చెల్లించాలని నిజాం షుగర్ ఫ్యాక్టరీ కార్మిక సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని శక్కర్నగర్ లో గల నిజాం షుగర్ ఫ్యాక్టరీ గేటు ముందు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ, గత టీఆర్?ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో నడుస్తున్న ఫ్యాక్టరీని మూసివేసిందని, ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఫ్యాక్టరీని తిరిగి ప్రారంభిస్తామని, కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయినా హామీలు అమలు చేయకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. పది సంవత్సరాలుగా లేఆఫ్ పేరుతో కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, మూడేళ్లుగా రిటైర్డ్ కార్మికులకు గ్రాట్యుటీ కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. లేబర్ డిపార్ట్?మెంట్, అధికారులు, ప్రజాప్రతినిధులు పూర్తిగా నిర్లక్ష్యం



వహిస్తున్నారని ఆరోపించారు. ఫ్యాక్టరీ పునరుద్ధరణ కోసం ఏర్పాటు చేసిన కమిటీ పరిస్థితి ఏమైందో స్పష్టత ఇవ్వాలని, బోధన్ ఎమ్మెల్యే కార్మికుల పట్ల చూపుతున్న నిర్లక్ష్య వైఖరి సరికాదని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఫ్యాక్టరీని ప్రారంభించి, కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు ఉపేందర్, రవిశంకర్ గౌడ్, బాలకృష్ణ, శ్రీనివాస్, శ్రీధర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిట్‌నెస్ లేని స్కూల్ బస్సులు, వ్యాన్లు సీజ్ చేయాలి

**పీడీ ఎస్ యూ (ఎస్), టి ఎస్ పి డిమాండ్.**

**బోధన్ జనవరి 23 (ప్రజాజ్యోతి)**
ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫిట్?నెస్ లేకుండా నడుస్తున్న స్కూల్ బస్సులు, వ్యాన్లను తక్షణమే సీజ్ చేయాలని పీడీ ఎస్ యూ (ఎస్), టి ఎస్ పి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం బోధన్ పట్టణంలోని ఆర్?టీఓ కార్యాలయంలో ఆర్?టీఓ శ్రీనివాస్?కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ్రాణూఖ(ా) జిల్లా అధ్యక్షులు యన్. బాల్ రాజ్, ్రూా జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్ మాట్లాడుతూ బోధన్ పట్టణంతో పాటు డివిజన్ పరిధిలో అనేక ప్రైవేట్ పాఠశాలలు ఫిట్?నెస్ లేని బస్సులు, వ్యాన్లను నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయని ఆరోపించారు. ఇటీవల గురువారం శ్రీ సాయి ప్రసన్న హైస్కూల్?కు చెందిన వ్యాన్ అదుపు తప్పి రోడ్డుపై నుంచి కాలువలోకి దూసుకెళ్లిన ఘటనను వారు గుర్తు చేశారు. ఇలాంటి ప్రమాదాలు గతంలో కూడా బోధన్?లో పలుమార్లు జరిగాయని, అయినా కొంతమంది ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు పిల్లల భద్రతను పక్కనపెట్టి కేవలం ఫీజులపైనే దృష్టి పెట్టుతున్నాయని మండిపడ్డారు. ఈ నిర్లక్ష్యం కొనసాగితే మరిన్ని ప్రమాదాలు తప్పవని హెచ్చరించారు. కావున విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఫిట్?నెస్ లేని స్కూల్ బస్సులు, వ్యాన్లను వెంటనే సీజ్ చేయాలని ఆర్?టీఓను కోరారు.



## బాలానగర్, గొప్య తండా సర్పంచ్‌లు కాంగ్రెస్‌లో చేరిక

**నిజామాబాద్ రూరల్: జనవరి, 23 (ప్రజా జ్యోతి)**
జక్రాన్?పల్లి మండలంలోని బాలానగర్, గొప్య తండా గ్రామాల సర్పంచ్?లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. నగరంలోని గుపన్?పల్లి బైపాస్ రోడ్డులో ఉన్న రూరల్ ఎమ్మెల్యే డా. రేకులపల్లి భూపతి రెడ్డి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సమక్షంలో సర్పంచ్?లు రాజు, రాజేష్?లు కాంగ్రెస్ కండువా కప్పుకొని పార్టీలో చేరారు.
ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికల్లో సర్పంచ్?లుగా గెలుపొందిన వీరితో పాటు వారి వార్డు సభ్యులు కూడా కాంగ్రెస్?లో చేరడం విశేషం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అమలవుతున్న ప్రజాపాలన, అభివృద్ధి--సంక్షేమ కార్యక్రమాలు తమకు విశ్వాసాన్ని కలిగించాయని, అందుకే కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వారు తెలిపారు.
ఈ కార్యక్రమంలో జక్రాన్?పల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిన్నారెడ్డి, కాంగ్రెస్ నాయకులు వసంత్ తదితరులు పాల్గొన్నారు.







## బషీరాబాద్ లో ఘనంగా నేతాజీ జయంతి.



**కమ్మర్ పల్లి జనవరి 23,ప్రజా జ్యోతి.**
కమ్మర్ పల్లి మండలం బషీరాబాద్ గ్రామంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలతో సత్కరించడం జరిగినది ఈ కార్యక్రమంలో నేల రమేష్ డాక్టర్ నర్సయ్య పోస్టు ప్రకాష్ లింగన్న దొడ్ల రవి గంగాధర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి షాదీముబారక్ చెక్కులు పంపిణి చేసిన సర్పంచ్



**రెంజల్, జనవరి 23(ప్రజాజ్యోతి ):**
రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో గల లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను సర్పంచ్ సుహాసిని నితిన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుహాసినినితిన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలో గల లబ్ధిదారులకు షాదీ ముబారక్,కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. అనంతరం గ్రామస్తుల తరఫున ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహబూబ్ అలీ, మాజీ సర్పంచ్ జావిదోద్దిన్, వార్డ్ మెంబర్లు నితిన్ గంగాధర్, సాయమ్మ,గ్రామస్తులు జాడి సాయిలు, అనిల్, సాయిలు, ఎర్రన్న,కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు.

**బోధన్ జనవరి 23 (ప్రజాజ్యోతి)**
నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం ఠాణకలాన్ గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సరస్వతీ దేవి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక సర్పంచ్ గెంటే అలేఖ్య హాజరై, సరస్వతీ దేవికి పుష్పమాలలు వేసి పూజలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వసంత పంచమి పర్వదినం విద్యార్థుల్లో జ్ఞానం, విజ్ఞానం, క్రమశిక్షణను పెంపొందించే పర్వదినమని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు నైతిక విలువలను అలవరచుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

